నిందితుల అరెస్ట్ చూపుతున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

గంజాయి రవాణా.. ఇద్దరు అరెస్ట్

- పరారీలో మరో వ్యక్తి
- కేసు వివరాలు వెల్లడించిన ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

సూర్యాపేట సిటీ, డిసెంబర్ 28 : గంజాయి సాగు చేసినా, అమ్మినా, కొన్నా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని ఏఎస్పీ మేక నాగేశ్వర్‌రావు అన్నారు. గంజాయి విక్రేతలను పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు వివరాలను ఏఎస్పీ నాగేశ్వర్‌రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో వెల్లడించారు. పట్టణంలోని ఎన్టీఆర్ పార్క్ వద్ద అనుమానంగా ఆగిన రెండు కార్లను పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. తనిఖీ చేయగా ఒక కారులో 24 కిలోలు, మరో కారులో కిలో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. కారులోని ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మరో వ్యక్తి పరారయ్యాడు. నిందితులను నాగర్‌కర్నూల్ జిల్లా ఆమ్రాబాద్ మండలం వటవర్లపల్లికి చెందిన చారగొండ ప్రకాశ్, మిర్యాలగూడెం శాంతినగర్‌కు చెందిన తాళ్ల సుమంత్‌గా గుర్తించారు. పరారీలో ఉన్న నిందితుడు భార్గవరామ్‌గా తెలిపారు.

సీఐ రాజశేఖర్, సీపీఎస్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున, ఎస్ఐలు సైదులు, రవీందర్, సీసీఎస్ సిబ్బంది, పట్టణ క్రైమ్ సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు.

ధాన్యం నిల్వలో తగిన జాగ్రత్తలతో అధిక లాభాలు

- ఎన్ఐపీహెచ్ఎం ఏడీ డాక్టర్ మరియాదాస్

గడ్డిపల్లి కేవీకేలో మాట్లాడుతున్న యరియాదాస్

గరిడేపల్లి, డిసెంబర్ 28 : ధాన్యం నిల్వలో తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా రైతులు మంచి లాభాలను సాధించవచ్చునని జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఏ.మరియాదాస్ అన్నారు. మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో వేర్‌హౌజ్ డెవలప్‌మెంట్ అథారిటీ, నెగోషియబుల్ వేర్‌హౌజ్‌లపై రైతులకు, వ్యాపారులు, పప్పుమిల్ యజమానులకు ధాన్యం నిల్వలపై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెగోషియబుల్ వేర్‌హౌజ్ రిసిప్ట్ ద్వారా రైతులు ఎలా లబ్ధి పొందవచ్చుననే విషయాన్ని వివరించారు. కేవీకే ఇన్‌చార్జి పీసీ డొంగరి నరేశ్ మాట్లాడుతూ.. వేర్‌హౌజ్‌లలో నిల్వ చేసిన ధాన్యం అమ్మకం, లోన్ తీసుకునే విషయాల్లో అనుసరించవలసిన విధానాలను తెలిపారు. అనంతరం నేరేడుచర్లలోని స్టేట్ వేర్‌హౌజ్ కార్పొరేషన్ గోదాంలను సందర్శించి ధాన్యం నిల్వల్లో యాజమాన్య పద్ధతులను శాస్త్రవేత్త డి.ఆదర్శ్ వివరించారు. కేవీకే శాస్త్రవేతలు ఎ.కిరణ్, ఎస్ఆర్ఎప్ అనిల్ పాల్గొన్నారు.

నకారా సేవలు చిరస్మరణీయం

- పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య

సమావేశంలో మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య

కోదాడటౌన్, డిసెంబర్ 28 : పెన్షనర్లకు నకారా చేసిన సేవలు చిరస్మరణీయమని పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పెన్షనర్స్ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని నకారా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రభుత్వం బకాయి ఉన్న మూడు డీఏలతో పాటు పీఆర్సీని అమలు చేసి హెల్త్ కార్డులు ఉన్న పెన్షనర్లకు నగదు రహిత చికిత్సకు ఉన్న అడ్డంకులను తొలగించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాస్‌రావు, నాగేశ్వర్‌రావు, పూర్ణచందర్‌రావు, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నైపుణ్యత పెంపొందించేందుకే ఐఈఆర్పీలకు శిక్షణ

- అపూర్వ బధిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి

శిక్షణకు హాజరైన ఐఈఆర్పీలు

బొడ్రాయిబజార్, డిసెంబర్ 28 : స్పెషల్ ఎడ్యుకేషన్‌లో 100 పాయింట్లు సాధించడం కోసం ఐఈఆర్పీలకు(ప్రత్యేక శిక్షణ తరగతుల ఉపాధ్యాయులు) నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసినట్లు అపూర్వ బధిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి తెలిపారు. అపూర్వ బధిరుల పాఠశాలలో నిర్వహించిన కంటినెంటల్ రిహాబిలిటేషన్ ఎడ్యుకేషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఐఈఆర్పీల స్పెషల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లు ప్రతి ఐదేండ్లకు ఒకసారి రెన్యూవల్ చేయాల్సి ఉంటుందని అందుకు 100 పాయింట్లు అవసరం ఉంటుందని తెలిపారు. శిక్షణలో వివిధ ప్రాంతాలకు చెందిన 150 మంది సీఆర్ఈలు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్పీలు ఎండీ.మహ్మద్ అలీ, కె.అప్పారావు, బి.రమేశ్, పి.కవిత, డి.పావని పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన

- ఎమ్మెల్యే మందుల సామేల్
- జిల్లా వ్యాప్తంగా తొలి రోజు 8,809 దరఖాస్తులు



నాగారం : లక్ష్మాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నాగారం, డిసెంబర్ 28 : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన సభలు నిర్వహించడం జరుగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో గ్రామస్తుల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. అనంతరం పస్తాల నుంచి లక్ష్మాపురం వరకు రోడ్డు నిర్మాణ పనులు అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు ఎమ్మెల్యేను గ్రామస్తులు భారీ గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణీవెంకన్న, పీడీ కిరణ్‌కుమార్, ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ గాలి శోభారాణి, డీటీ షాహిన్‌బేగం, సర్పంచ్ కుంట్లపల్లి సుధాకర్, ఎంపీటీసీ ఏపూరు మంజుల, చెవిటి వెంకన్నయాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనూరాధ, సాయిరాజ్, పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని బండ్లపల్లి గ్రామంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌తో కలిసి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దరకాస్తులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున అలాగే ప్రతి గ్రామ పంచాయతీలో ఒక జనరల్ కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

మోత్కూరు : మండలంలోని పనకబండలో మండల ప్రత్యేకాధికారి పి.యాదయ్య గ్రామ సభను ప్రారంభించి దరఖాస్తులు స్వీకరించారు. డీసీపీ రాజేశ్‌చంద్ర, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాన్యనాయక్ దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. రాగిబావిలో ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, మున్సిపాలిటీ పరిధిలో దరఖాస్తులను స్వీకరించారు. తాసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ దరఖాస్తులను పరిశీలించారు. పనకబండలో 140, రాగిబావిలో 42 దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సావిత్రీ మేఘారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, సర్పంచులు రాంపాక నాగయ్య, బత్తిని తిరుమలేశ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు :మండలంలోని గోవిందాపురం, కొండంపేట, మానాయికుంట, వెల్ధేవి గ్రామాల్లో ఎంపీపీ దర్శనాల అంజయ్య, అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణ, ఎంపీడీఓ చంద్రమౌళి, తాసీల్దార్ శేషగిరిరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : మండలంలోని బోరింగ్ తండా, దుబ్బతండాలో జరిగిన ప్రజా పాలన సభలను జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దరఖాస్తుదారు ప్రతి ఒక్కరూ రశీదు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు నాగేంద్రశర్మ, వెంకట్‌రెడ్డి, తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, డీటీ పుష్ప, ఏఓ దివ్య, ఏఈ గౌతమ్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, ఇరిగేషన్ ఈఈ భద్రూనాయక్ అన్నారు. మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జీడి భిక్షం, రూరల్ ఎస్ఐ సాయిరాం, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, సర్పంచ్ పులగం స్వాతీరాఘవరెడ్డి, అధికారులు భరత్‌కుమార్, కిరణ్మయి, అనిల్, కృష్ణయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలంలోని గూడెపుకుంటతండా, చిన్నసీతారాంతండా, చిన్నగారకుంటతండా, జల్మాలకుంటతండాలో మండల ప్రత్యేక అధికారి రాంపతి, తాసీల్దార్ మహేందర్‌రెడ్డి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఆర్ఐ స్వప్న, ఎస్ఐ ఎన్.వెంకన్న, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్‌నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలోని దేవునిగుట్టతండా, పాపనిబావితండా, సింగారంతండా, కాశీతండాలో నిర్వహించిన గ్రామ సభల్లో సంబంధిత సిబ్బంది దరఖాస్తులు స్వీకరించింది. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దశరథ, తాసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, సముద్రాల సూరి, యాదగిరి, కార్యదర్శి జ్యోతి, సృజన, సర్పంచ్ వీరోజి, కృష్ణ పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో మండల ప్రత్యేక అధికారి శ్రీధర్, తాసీల్దార్ అమీన్‌సింగ్ గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు ఫారాలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

అర్వపల్లి : మండలంలోని కాసర్లపహాడ్ గ్రామ సభలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, వేల్పుచర్లలో మండల ప్రత్యేక అధికారి రామారావునాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఏఓ శశిధర్రెడ్డి, ఏఈ అశోక్, సర్పంచ్ దబ్బేటి జ్యోతిరాణి, ఏపీఎం మల్లేశం, డీటీ మహేశ్, కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

కోదాడ టౌన్ : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, 29వ వార్డు కౌన్సిలర్ వంటిపులి రమాశ్రీనివాస్, 19వ వార్డు కౌన్సిలర్ కోల్లా ప్రసన్నలక్ష్మీ అన్నారు. ప్రజా పాలన సభలో దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : మండలంలోని అల్వాలపురం, అడ్లూరు, రామలక్ష్మీపురం, మంగలితండా గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి దయానందరాణి, తాసీల్దార్ సాయాగౌడ్, ఏడీఏ వాసు, ఎంపీడీఓ విజయలక్ష్మి, రూరల్ ఎస్ఐ సాయిప్రశాంత్, ఎంపీఓలు పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని మాధవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన గ్రామ సభను ఎంపీపీ ఎలక బిందున రేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య, సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మీశ్యామ్‌సుందర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, ఎస్ఐ లోకేశ్ పాల్గొన్నారు.

మోతె : మండలంలోని భల్లుతండా, అప్పన్నాగూడెం, బోడబండ్లగూడెం, కర్కాయలగూడెం గ్రామాల్లో అధికారులు ప్రజల వద్దనుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి తిరుపతయ్య, ఎంపీడీఓ హరిసింగ్, తాసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంఈఓ గోపాల్‌రావు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల వ్యాప్తంగా చేపట్టిన ప్రజా పాలనలో సభల్లో 192 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆయా సభల్లో ఇన్‌చార్జి ఎంపీడీఓ ఇమామ్, డీఎఫ్ఓ సతీశ్‌కుమార్, తాసీల్దార్ హేమమాలిని, ఎంపీఓ లింగారెడ్డి, ఏఓ రాజగోపాల్ పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం, జానకీనగర్, దూదియతండాలోని పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. జానకీనగర్‌లో ఆర్డీఓ సూర్యనారాయణ దరఖాస్తుల స్వీకరణను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ సరిత, ఎంపీడీఓ ఈదయ్య, ఎస్ఐ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



ఆత్మకూర్.ఎస్ : బోరింగ్‌తండాలో ప్రజా పాలన సభను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

జిల్లా వ్యాప్తంగా 8,809 దరఖాస్తులు

సూర్యాపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తొలిరోజు నిర్వహించిన గ్రామ సభల్లో జిల్లా వ్యాప్తంగా 8,809 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 89 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన సభల్లో 6,134 దరఖాస్తులు రాగా 21 మున్సిపల్ వార్డుల్లో 2,675 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. అభయ హస్తం దరఖాస్తు నింపలేనివారికి హెల్ప్ డెస్క్ సిబ్బంది సహకారం అందించాలని సూచించారు. ప్రత్యేకాధికారులు నిరంతరం తనిఖీలు చేస్తూ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో..

నేరేడుచర్ల : మండలంలోఇ బోడేదిన్నలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతీభిక్షం, కందులవారిగూడెంలో జడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మున్సిపాలిటీ పరిధిలోని 1 ,2, 3 వార్డుల్లో చైర్మన్ చందమళ్ల జయబాబు, కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకట్‌రెడ్డి, బచ్చలకూరి ప్రకాశ్, నూకల సుగుణ, షహానాజ్ దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సైదులు, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ విజయకుమారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ పరమేశ్, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, డీటీ స్రవంతి, సర్పంచులు వంగాల మాధవరెడ్డి, వేమూ ప్రియాంక పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మండలంలోని వెంకట్రాంపురం, రామాంజినేయతండాలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణను అధికారులు ప్రారంభించారు. వెంకట్రాంపురంలో దరఖాస్తుల స్వీకరణను హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, స్పెషల్ ఆఫీసర్లు శ్రీధర్, వెంకయ్య, సర్పంచ్ కల్పనావీరనాగిరెడ్డి పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని హనుమంతులగూడెం, బాడవతండా, బిల్యానాయక్ తండా, కామంచికుంటతండాలో తాసీల్దార్ మంగా రాథోడ్ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ సంధ్యారాణి, ఇరిగేషన్ శాఖ డీఈ స్వామి, ఎంపీపీ ముడావత్ పార్వతీకొండా నాయక్, జడ్పీటీసీ జగన్‌నాయక్, ఎంపీడీఓ జానకిరాములు, ఏపీఓ ఉమ, సర్పంచులు బానోతు గోవిందు, సుజాతాలాలూనాయక్, బారెడ్డి రజిత, నరసింహారెడ్డి, బానోతు శాంతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని దేవ్లాతండాలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపీపీ భూక్యా గోపాల్ ప్రారంభించారు. తాసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ వెంకటాచారి, ఆర్ఐ నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, సూపరింటెండెంట్ మల్లయ్య పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని కట్టవారిగూడెం, మంగాపురం, అబ్బిరెడ్డిగూడెం, వెంకట్రామాపురం గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. మంగాపురంలో మండల ప్రత్యేకాధికారి సంతోశ్, తాసీల్దార్ బి.సరిత దరఖాస్తులు స్వీకరించగా అబ్బిరెడ్డిగూడెంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ కె.వనజ దరఖాస్తులు స్వీకరించారు. అబ్బిరెడ్డిగూడెంలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణను డీపీఓ యాదయ్య పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు రామకృష్ణ, కాశయ్య, పి.మల్లీశ్వరి, మీసాల అపర్ణ, ఎంపీటీసీ బాల్దూరి సందీప్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పట్టణంలోని 15, 16 వార్డుల్లో స్వీకరించిన దరఖాస్తులను డీఎం హెచ్ఓ కోటాచలం పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శాఖ స్టాటికల్ అధికారి వీరయ్య, మండల విస్తరణ అధికారి గజగంటి ప్రభాకర్, కౌన్సిలర్ కారింగు విజయ పాల్గొన్నారు.

సూర్యాపేటలో కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ దరఖాస్తుల స్వీకరణ

చివ్వెంల : మొగ్గయ్యగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జడ్పీ సీఈఓ సురేశ్

బొడ్రాయిబజార్ : ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 17వ వార్డులోని చింతలచెర్వు కమ్యూనిటీ హాల్‌లో కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ఏవరైనా అనివార్య కారణాల వల్ల దరఖాస్తు అందజేయలేకపోతే మున్సిపల్ కార్యాలయంలో అందజేసి రసీదులు తీసుకోవాలని సూచించారు. ఆయా వార్డుల్లో జరిగిన ప్రజా పాలన దరకాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, తాసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, డీఎస్పీ రవి, ఏఎస్ఓ సురేశ్, మెప్మా పీడీ రమేశ్‌నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జనార్దన్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు వేముల కొండ పద్మాసైదులు, చింతలపాటి భరత్ మహాజన్, కక్కిరేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తులు చేసుకోవాలి : జడ్పీ సీఈఓ సురేశ్

చివ్వెంల, డిసెంబర్ 28 : ప్రభుత్వ పథకాలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని జడ్పీ సీఈఓ సురేశ్ అన్నారు. గురువారం మండలంలోని భీమ్లాతండా, గుంపుల, మొగ్గయ్యగూడెం, తుల్జారావుపేట గ్రామాల్లో ప్రజాపాలనలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాసీల్దార్ రంగారావుతో కలిసి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీఓ గోపి, ఏఓ ఆశాకుమారి, ఏపీఓ నాగయ్య, సర్పంచులు హముడా, దొంగరి కోటేశ్వర్‌రావు, రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కోదాడ టౌన్ : 19వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న కౌన్సిలర్ ప్రసన్నలక్ష్మి

హుజూర్‌నగర్‌లో దరఖాస్తులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

గరిడేపల్లి : అబ్బిరెడ్డిగూడెంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న డీపీఓ యాదయ్య

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మల్లేశ్‌యాదవ్

మల్లేశ్‌యాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్‌గౌడ్

బొడ్రాయిబజార్, డిసెంబర్ 28 : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా మట్టిపల్లి మల్లేశ్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశ్‌యాదవ్ మాట్లాడుతూ.. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

తాపీ మేస్త్రీలకు ఇన్సూరెన్స్ కార్డులు

మోతె, డిసెంబర్ 28 : మండల వ్యాప్తంగా ఉన్న తాపీ మేస్త్రీలు పలువురికి ఇన్సూరెన్స్ కార్డులను రాంకో సిమెంట్ కంపెనీ సభ్యులు గురువారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కార్డు ఉన్న మేస్త్రీలకు ఆస్పత్రి ఖర్చులకు రూ.25 వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.లక్ష ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల డీలర్ కొత్తూరు గణేశ్, బాలకృష్ణ, శంకర్, గోపికృష్ణ పాల్గొన్నారు.

వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 28 : మండలంలోని రాజానాయక్‌తండాలో అభయ పీఠ సహిత భూనీలా సమేత ద్వాదశ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం తండా వాసులు ఘనంగా నిర్వహించారు. అనంతరం లోనావత్ భగవాన్ సింగ్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు గిరిధర్‌నాయక్, రాజానాయక్ భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారిని పుర వీధుల్లో ఊరిగించారు. స్వామి కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, సర్పంచ్ లోనావత్ అశోక్‌నాయక్ పాల్గొన్నారు.

టీ ఎమ